# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

సోమవారం 13, అక్టోబర్ 2025




## ఎన్నాళ్లు ఈ అవస్థలు..?

✧ బ్రిడ్జి లేక అద్వాన రహదారులు

బజార్‌హత్నూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కొన్ని గ్రామాలు దుర్భరమైన జీవనాలు కొనసాగిస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత చిన్న జిల్లాలు ఉంటే పాలన మెరుగుపడుతుందని అంచనా వేశారు. కానీ ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్‌లో తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న అభివృద్ధే అంటారు కానీ కొన్ని మారుమూల గ్రామాలు ఇంకను బాగు పడలేదు. కొత్తపల్లి గ్రామానికి బ్రిడ్జిని వేయమని కొన్ని సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు గ్రామ ప్రజలు వేడుకున్న ఫలితం మాత్రం శూన్యం. రోడ్డు సౌకర్యం లేక, వర్షం పడితే వాగు దాటాలన్న గ్రామస్తులు జంకుతున్నారు. ముఖ్యంగా ప్రజలు దవాఖానకు, వార సంతకు రావాలన్న తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇదిలా వుండగా, మండలంలోని జాతర్ల గ్రామం నుండి వెళ్ళే ఆందుగూడ, కొత్తగూడ, చంతకర్ర గ్రామాల రహదారి మరీ దారుణంగా ఉంది. రోడ్డు సౌకర్యం బాగోలేక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఇలా చెప్తూ పోతే కనీస సౌకర్యాలు లేని గ్రామాలు చాలానే ఉన్నాయి.

## అర్హులైన ముంపు బాధితులందరికీ..
# పరిహారం అందిస్తాం





✪ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

చెన్నూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన అర్హత కలిగిన ముంపు బాధితులు అందరికీ పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని చెన్నూరు పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కోటపల్లి మండలం బబ్బెర చెలక, దేవులవాడ గ్రామాల రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, కోటపల్లి మండల తహసిల్దార్ రాఘవేంద్రలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన అర్హులైన బాధితులు అందరికీ పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చట్ట ప్రకారం అర్హులైన బాధితులకు పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కంటే ముందు 36 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మిగతా 2లో..

## శ్రీదేవి డ్రామా కంపెనీలో పాల్గొన్న అక్క చెల్లెలు

మామడ, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని పొనకల్ గ్రామం నుంచి గాడచందా రవి, రేణుక దంపతుల కుమార్తెలు నందిని తొమ్మిదివ తరగతి, హర్షిని ఎనిమిదివ తరగతికి చెందిన విద్యార్థినులు మాస్టర్స్ వరప్రసాద్, జీవన్ ఆధ్వర్యంలో శనివారం రోజున జరిగిన ప్రోగ్రాం శ్రీదేవి డ్రామా కంపిని హైదరాబాద్‌లో పాల్గొనడం జరిగింది. వీరిని స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.






## గంజాయి సాగు నిర్మూలనకు
# డ్రోన్ పర్యవేక్షణ



❈ ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్త నిరంజన్

❈ 51 గంజాయి మొక్కల గుర్తింపు

❈ గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

కెరిమెరి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండల పరిధిలో గంజాయి సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటామని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏఎస్పీ చిత్త నిరంజన్ అన్నారు. ఈ క్రమంలో ఆదివారం డ్రోన్ సహాయంతో పంటభూములపై పర్యవేక్షణ నిర్వహించారు. డ్రోన్ సర్వే ద్వారా గంజాయి మొక్కలు సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, సంబంధిత మండల పోలీస్ అధికారులు, ఎక్సైజ్ రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకుని వెంటనే నిర్మూలన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలో కెరిమెరి మండలం అంతపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని నారాయణగూడ గ్రామానికి చెందిన రాథోడ్ బాలాజీ అనే వ్యక్తి వ్యవసాయ పొలంలో 51 గంజాయి మొక్కలు గుర్తించారు. ఆ మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు ఏఎస్పీ మాట్లాడుతూ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మకం, వినియోగం చట్టపరంగా తీవ్ర నేరమని, ఈ అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు మిగతా 2లో..

# గంజాయి సాగు నిర్మూలనకు డ్రోన్ పర్యవేక్షణ

(మొదటిపేజీ తరువాయి)

తప్పవని హెచ్చరించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. జూన్ 2025 నుండి ఇప్పటికి ఆసిఫాబాద్ సబ్ డివిజన్‌లో 51 కేసులు కాగా, 560 మొక్కలు స్వాధీనం చేసుకున్నాట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా ఈ నేరాలకు దూరంగా ఉండి, గంజాయి సాగు జరుగుతున్న సమాచారాన్ని వవెంటనే డయల్ 100 లేదా 8712670551 నంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి తగిన పారితోషికం ఇవ్వబడుతుందన్నారు. గంజాయి రవాణా, సరఫరా, అమ్మకం లేదా మొక్కల పెంపకం జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా అణచివేయడమే లక్ష్యంగా పోలీసులు నిరంతర పర్యవేక్షణ చర్యలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల పరిధిలో డ్రోన్ సర్వేలు, స్థానిక పోలీస్ బృందాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సీఐ సత్యనారాయణ, కెరమెరి ఎస్సై మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ముంపు బాధితులందరికీ పరిహారం అందిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని 11 వేల కోట్ల రూపాయల వరకు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 25 వేల కోట్ల రూపాయల పనులు పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంతంలో 55 వేల ఎకరాల ఆయకట్టు భూమిలో రైతులు అధిక దిగుబడితో పంట సాగు చేసేవారని, భూములు కోల్పోయే పరిస్థితి ఉండేది కాదని తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా బ్యాక్ వాటర్‌తో పంట పొలాలు, కొన్ని నివాస ప్రాంతాలు ముంపుకు గురై ప్రజలు ఎంతో నష్టపోయారని తెలిపారు. ముంపు బాధితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించలేదని, ఈ చర్యతో పాటు గత ప్రభుత్వ లోటుపాట్లను సరి చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ముంపు బాధితుల సంక్షేమంలో భాగంగా ఇప్పటి వరకు 10 కోట్ల రూపాయలు కేటాయించి అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియ నిర్వహించి ప్రభుత్వం కేటాయించిన ప్రకారం లబ్ధిదారులకు పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ముందుగా అసలైన పట్టేదారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, అర్హులైన మిగతా వారికి సైతం పరిహారం అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక ప్రజా ప్రయోజనకర పథకాలను అమలు చేయడంతో పాటు మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తూ స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించి వ్యాపారాలు చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ముంపు బాధితులందరికీ పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎలాంటి వివాదాలు లేని భూములకు అవార్డు జారీ చేయడం జరుగుతుందని, డిసెంబర్ 18, 19 తేదీలలో అర్హులైన వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. భూ సంబంధిత వివాదాలలో రాజీ అయిన వారికి నిబంధనల ప్రకారం చెల్లింపులు జరుగుతాయని, లేని పక్షంలో సంబంధించిన అవార్డు మొత్తమును సంబంధిత కోర్టులో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. 33 కోట్ల రూపాయలలో 5 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, మరో 5 కోట్ల రూపాయలు పిడి ఖాతాలో ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన ముంపు బాధితులందరికీ పరిహారం అందించడం జరుగుతుందని, బాధితులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు మరమ్మతులు చేసిన బీఆర్ఎస్ నాయకులు

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండలం నందిగూడ గ్రామానికి వెళ్లే రోడ్డుకు బీఆర్ఎస్ నాయకులు శ్రమదానంతో మరమ్మత్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు గోలెం వెంకటేశం, అసెంబ్లీ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావు మాట్లాడుతూ...నందిగూడా గ్రామానికి ఒక కిలోమీటర్ రోడ్డు మార్గం ఉందని ఊరు పుట్టినప్పటి నుండి కనీసం రోడ్డు సౌకర్యం లేనటువంటి పరిస్థితులను అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామస్తులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన ప్రజాబంధు ఆపద్బాంధవుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నందిగుడా వెళ్లే రోడ్డుకు మొరంమట్టి వేసి పూర్తిస్థాయి లో మరమ్మత్తులు నిర్వహించాలని బిఆర్ఎస్ నాయకులకు ఆదేశించారని దీంతో వెనువెంటనే నంది కూడా గ్రామానికి వెళ్లి గ్రామంలోని ట్రాక్టర్ యజమానులను పిలిచి ట్రాక్టర్లు మాట్లాడి ట్రాక్టర్లు మొరం తెప్పించి నందిగుడా గ్రామానికి వెళ్లే మెయిన్ రోడ్డు నుండి ఊరు వరకు పూర్తిగా గుంతలమయమైన రోడ్డును మొరం పోసి బ్లేడు పెట్టి లెవలింగ్ చేపించడం జరిగిందన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేసిన బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గౌత్రే గోపాల్, పిప్రే రావుజి, బండి వాసు, తన్నీరు పోచం, వాసాకి హనుమంతు, శాండే వెంకటేష్, గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఆయా పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

## - మండల విద్యాధికారి వాసాలా ప్రభాకర్

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

2025-26 విద్యా సంవత్సరమునకుగాను కాగజ్ నగర్ మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎఫ్ క్వార్టర్స్ కోయవాగు (ఉర్దూ మీడియం) పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ గురించి ఆయాగా పనిచేయడానికి స్థానిక 18 నుండి 44 సంవత్సరముల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు అదే గ్రామపంచాయతీ లేదా ప్రక్కన ఉన్న గ్రామపంచాయతీకి చెందిన వారై ఉండి, ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, స్థానికత, మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని సూచించారు. ఎస్‌సి, ఎస్‌టి మహిళా అభ్యర్థులకు 5 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్ ఉమెన్‌కు 3 సంవత్సరాలు, దివ్యాంగ మహిళలకు 10 సంవత్సరాల వయస్సు సడలింపు ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 16వ తేదీ లోగా సంబంధిత ఎంపీపీఎస్ కోయవాగు పాఠశాల యందు నిర్ణీత ప్రొఫార్మాలో రెండు సెట్ల జిరాక్స్ ప్రతులతో గజిటెడ్ అటేస్ట్ చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# భీమన్న జాతరను విజయవంతం చేయాలి

**మామడ, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని కొరటికల్ గ్రామంలో సోమవారం భీమన్న జాతర నిర్వహించ్చునట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. జాతర సందర్భంగా ఆదివారం భీమన్న గజలను గంగస్నానానికి తీసుకెళ్లినారు. సోమవారం పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కావాలి అని కోరినారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వెల్లడించారు.



# సామాజ సేవ కోసం పనిచేయడం అభినందనీయం

## - డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి

**కాగజ్‌నగర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ క్యాంప్ ముగింపు ఉత్సవాలు వేంపల్లి విలేజ్ లో చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో చీఫ్ గెస్ట్ సీనియర్ మోస్ట్ అడ్వకేట్ వి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమాజ అభివృధి కోసం సమ సమాజం కోసం పనిచేసినందుకు అభినందించడమే కాకుండా వాలంటీర్లు అందరికి చిన్నపాటి బహుమతులు కూడా అందచేసి ఇక ముందు కూడా వారు ఇలాగే పని చేసి కళాశాలకు, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, మాట్లాడుతూ విద్యార్థులు వారం రోజులపాటు చాలా చక్కగా పనిచేసినందుకు అందరినీ అభినందించడమే కాకుండా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ గారిని అతిథులు, వాలంటీర్ల సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిర్పూర్ ఎమ్‌పిడో విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమాల ద్వారా విజ్ఞాన వంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్, దుర్గం జనార్ధన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తమ తమ సందేశాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి సీనియర్ అడ్వకేట్ కిశోర్ కుమార్, ఎమ్‌పిడో టి. సత్యనారాయణ జిపి సెక్రటరీ ప్రవీణ్, కోఆర్డినేటర్ జనార్దన్, లెక్చరర్‌లు మల్లికార్జున, శాంభవి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.




# బలహీనమవుతున్న ప్రజల బ్రహ్మాస్త్రం

- ఘనంగా ఆర్టిఐ అమలు దినోత్సవం
- హాజరైన ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి ట్రైనర్ అష్రఫ్
- సహ రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. కొండగుర్ల కమలాకర్

**కాగజ్‌నగర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలో సమాచార హక్కు చట్ట అమలు దినోత్సవాన్ని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టిఐ ఆక్టివిస్టు ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి ట్రైనర్ అష్రఫ్, సహ రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ హాజరై మాట్లాడుతూ ప్రజల చేతిలో శక్తివంతమైన ఆర్టిఐ అస్త్రం బలహీనమవుతుందని అన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్క పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం సాధ్యమన్నారు కానీ సహ చట్టం దేశంలో అమలు నేటితో 20 సంవత్సరాలు అవుతున్నప్పటికీ, సహ చట్టం అమలులో, చట్టబలోపేతంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతుందన్నారు. గ్రామస్థాయి వరకు గల ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం లేదన్నారు. సెక్షన్ 4 (1) (బి) ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన 17 అంశాలు సమాచారం అందుబాటులో ఉండడం లేదన్నారు. చట్ట నిబంధనల ప్రకారం దరఖాస్తుదారులకు పిఐఓ, ఏపీఐవో లు సమాచారం అందించడం లేదన్నారు. దరఖాసుదారుల, ఆర్టిఐ కార్యకర్తల వివరాలు



బహిర్గతం అవుతున్నాయని, దానితో వారిపై దాడులు మరియు ఇతరపరంగా నష్టాలు చేకూరుతున్నాయని అన్నారు. దరఖాస్తుదారుల రక్షణ కొరకు గల మెమో నెంబర్: 33086 ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ సెక్షన్ 20 ప్రకారం అనుసరించడంలో నిరక్ష ్యల్లి వహిస్తుందని అన్నారు. రాష్ట్ర కమిషనర్ సుప్రీం కోర్టు తీర్పులు, కేంద్ర సమాచార కమిషన్ తీర్పులు, రాజ్యాంగబద్ధమైన ఇతర చట్టాలను ప్రమాణికం చేసుకొని రూల్ ఆఫ్ ల ప్రకారం ఏపీఐవో, పిఐఓ, ఏవో పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సహ చట్టబలోపితం కొరకు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయవలసిన ఆర్టిఐ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఇట్టి కమిటీలలో సామాజిక కార్యకర్తలకు చోటు కల్పించి చట్ట బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. సహ చట్టం రక్షణ కొరకు, దరఖాస్తు దారుల, ఆర్టీఐ కార్యకర్తల పరి రక్షణ కొరకు, ప్రజల రాజ్యాంగ బద్ధమైన హక్కుల కొరకు ప్రతి ఒక్క ఆర్టీఐ, సామాజిక కార్యకర్తలు, మేధావులు ఒకే వేదిక పైన వచ్చి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రోడ్ సేఫ్టీ కోసం ఆర్టిఐ కార్యకర్త అజీమ్ పేరుతో దరఖాస్తుల ఆవిష్కరణ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్టిఐ కార్యకర్త అజీమ్ పేరుతో జాగృతి యువ మంచ్ ఆధ్వర్యంలో రూపొందించిన సమాచార హక్కు చట్ట దరఖాస్తు పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా అధ్యక్షులు కబీర్, జిల్లా కార్యదర్శి వంగారి ప్రవీణ్, జిల్లా అడ్వైజర్ రామ్టెంకి కృష్ణ, జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి లింగన్న, డివిజన్ జాయిన్ సెక్రటరీ అచలేష్, మండల ఉపాధ్యక్షులు దామోదర్, ఆర్టిఐ కార్యకర్తలు శరత్ చంద్ర, ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా టోర్నమెంట్

**● ఆటలో గెలుపోటములు సహజం ● బెల్లంపల్లి ఏరియా ఇన్చార్జి జిఎం నరేందర్**



**రెబ్బెన, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిలో ఆదివారం రోజున 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా అండర్ 14, అండర్ 19 బాల బాలికల టోర్నమెంట్ ముగిసింది. ఈ కార్యక్రమ నికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఏరియా ఇంచార్జి జి. ఎమ్. నరేందర్, ఎస్.ఐ వెంకట కృష్ణ హాజరయ్యారు. టోర్నమెంట్‌లో భాగంగా బాలికల విభాగంలో మొదటి బహుమతి అదిలాబాద్, బాలుర విభాగంలో మొదటి బహుమతి రంగారెడ్డి, సబ్ జూనియర్ బాలికల విభాగంలో మొదటి బహుమతి వరంగల్, బాలుర విభాగంలో మొదటి బహుమతి మహబుబ్ నగర్ గెలుపొందడం జరిగింది అన్నారు. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథగా ఇంచార్జ్ జి.ఎమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా బాల బాలికల టోర్నమెంట్ శుభ పరిణామం గెలుపు ఓటములు సహజమని అన్నారు. గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఓడిన వారు కూడా మళ్ళీ గెలువాలి. ఇక్కడ సెలక్షన్ అయిన పిల్లలు జాతీయ స్థాయిలో కప్ సాధించాలి అని అన్నారు. క్రమ శిక్షణతో ఆడి గెలువాలని తెలిపారు. గోలేటిలో పెట్టడం గర్వకారణం. టోర్నమెంట్ జరగడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి. ఆర్ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా సంయుక్త కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, జారీఫ్ ఉద్దీన్ ఖాన్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సెపక్ తక్రా వైస్ ప్రెసిడెంట్ ఎస్. తిరుపతి,తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్, కె. భాస్కర్, ఆర్ రామకృష్ణ, కుమ్మరి. మల్లేష్, దినేష్, తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి, ఎస్ ఐ. వెంకట కృష్ణ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సెపక్ తక్రా వైస్ ప్రెసిడెంట్ ఎస్. తిరుపతి, లయన్స్ క్లబ్ అఫ్ గోలేటి స్పోర్ట్స్ అధ్యక్షులు లయన్ రమేష్, లయన్ ఆర్ నారాయణ రావు,లయన్ బాపి రెడ్డి,ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరన్న, ఐఈడి ఇంజనీర్ ఉజ్వల బెహరా, పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఐటియుసి కిరణ్, టిబిజికెఎస్ సాగర్, షార్ప్ స్టార్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి శంకర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలి

**- సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు**

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని ద్వారకానగర్ కు చెందిన కీర్తి సరస్వతమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ ఇల్లు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ తిరుపతి, చేరాల శ్రీనివాస్, పెద్ది హరీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు చోరీతోనే బీజేపీకి అధికారం

**నేరడిగొండ, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ఆదివారం నేరడిగొండ క్యాంపు కార్యాలయంలో సంతకాల సేకరణ పత్రాలను విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఓటు చోరీతోనే కేంద్రంలో బీజేపీ అధికారం దక్కించుకుంటోందని అన్నారు. బీజేపీ ఓటు చోరీని ప్రజలకు స్పష్టంగా వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఓటుచోరీని ఆపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఓటు సంతకాల సేకరణ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గజేందర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ డిక్లరేషన్ను సంతకాల ద్వారా తెలియజేయాలన్నారు. ప్రజలను సైతం చైతన్యపరిచి ఓటు చోరీపై సంతకాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

**సారంగాపూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 14న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్తంగా బంద్‌ను విజయవంతం చేయాలని నిర్మల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలు తిరిగి సంఘ నాయకులతో కలిసి విజయవంతం చేయాలని తెలిపారు. బీసీలకు న్యాయమైన హక్కుల సాధన కోసం ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. 60 శాతం జనాభా ఉన్న బీసీలకు రాజకీయంగా హక్కులు ఇచ్చేందుకు నిరాకరించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. అగ్రవర్ణాల వారు ఈ రిజర్వేషన్లను సహించలేక హైకోర్టులో కేసులు వేయడం ద్వారా అడ్డుకోవడా నికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మించే నాటకం ఆడుతోందని, అసలు బీసీల రాజకీయ ఎదుగుదలకు అడ్డుగా మారిందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే, రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు, బంద్‌లు, నిరసనలు ముమ్మరంగా చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల నాయకులు రమేష్. సాయందర్, భీమన్న, నిర్మల్ నాయకులు అప్క గజేందర్ యాదవ్, అనుముల భాస్కర్, డాక్టర్ కత్తి కిరణ్, కిషన్, అశోక్ నాయక్, ప్రశాంత్, శివాజీ గౌడ్, నవీన్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# 13న జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 17 బాలుర ఎంపిక పోటీలు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 17 బాలుర ఎంపిక పోటీలను అక్టోబర్ 13న నిర్వహించనున్నట్లు ఎస్జీఎఫ్ సెక్రటరీ వెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాధికారి దీపక్ తివారి ఆదేశాల మేరకు పాఠశాల క్రీడా సమాఖ్య కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అండర్ 17 బాలుర జిల్లాస్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలు కొమరం భీం స్పోర్ట్స్ గ్రౌండ్ లో నిర్వహించడం జరుపుతుందన్నారు.ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడా కారులు వారి యొక్క బోనఫైడ్, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని పోటీల కార్యదర్శి కడతాల రాకేష్ పేర్కొన్నారు.

# 16న లక్ష్మీ కుబేర సామూహిక లక్ష కుంకుమార్చన

**ఆసిఫాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఈస్గాం శివ మల్లన్న స్వామి దేవాలయం వద్ద ఈనెల 16న వాసవి కన్యకా పరమేశ్వరి అనుసంధాన లక్ష్మీ కుబేర సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ, జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన బాచంపల్లి కమలాకర్ శర్మ ఆచార్యత్వంలో, శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు, భారతీయ తీర్థ పురస్కార గ్రహీత బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నివాసితులు దోర్బల ప్రభాకర శర్మ పర్యవేక్షణలో కాగజ్‌నగర్ పట్టణ వేద శాస్త్ర పండితుల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరింత వివరాలకు 9553394929, 9652165639, 7013905458, 7013678953, 83284 56876 నెంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సహకారంతో రోడ్డుకు మరమత్తులు

**బెజ్జూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**



బెజ్జూర్ మండలంలోని సోమిని గ్రామం నుంచి కుష్నపల్లి గ్రామం వరకు ఉన్న మట్టి రోడ్డుకు ఆదివారం కోనేరు అభిమానులు, కార్యకర్తలు మరమ్మతులు నిర్వహించారు. ఈ రోడ్డు వర్షాకాలంలో గుంతల మయంగా మారింది. ఈ రోడ్డు కరణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలుసుకొని స్థానిక నాయకులకు కార్యకర్తలకు రోడ్డు మరమ్మత్తులు చేయాల్సిందిగా సూచించారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం ఆదివారం కోనేరు అభిమానులు, కార్యకర్తలు శ్రమదానంతో రోడ్డు మరమత్తులు ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్డు మరమ్మత్తులు పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, కోనేరు అభిమానులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**చింతలమానేపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రన్వెల్లి గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు చిట్యాల శంకర్‌తో కలిసి బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడవాలంటే ఎమ్మెల్సీ దండే విఠల్ సారాధ్యంలో అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతలమానపల్లి మండల తాజా మాజీ మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కుమురం భీం వర్ధంతి

**కెరమెరి, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

ఆదివాసీ పోరాటయోధుడు, అమరజీవి కుమురం భీం 85వ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని సాకడ చౌరస్తా వద్ద కుమురం భీం వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామం నుండి డప్పు వాయిధ్యాలతో ర్యాలీగా చేరుకొని కుమురం భీం విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుమురం భీం విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ఎస్సై మధుకర్ పాల్గొని కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమురం భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆదివాసీలు చదువుపై దృష్టి సారించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షుడు పెందోర్ మోతిరాం, విద్యార్థి సంఘం అధ్యక్షుడు సేడ్మకి తుకారాం, గ్రామ పటేల్ దంబీరావు, ఆదివాసీ నాయకులు పెందోర్ ఆనందరావు, మాడవి రఘునాథ్, రాయ్ సిడం జంగు, పెందోర్ జలపతిరావు, పెందోర్ శ్రీనివాస్, కుమురం అంబరావు, కుమురం లాల్ షావ్, ఆదివాసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**నార్నూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

మండలం కేంద్రంలో కొమురం భీం వర్ధంతిని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఆదివాసుల హక్కులకై పోరాడిన పోరాట యోధుడు కొమురం భీం 85వ వర్ధంతి కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అందులో భాగంగా ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పితృ దేవతలకు పూజలు చేసి దసరా పండగ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అచల్,మాజీ ఎంపీపీ రూప్ దేవ్,మడవి మాన్కు, పిఎసిఎస్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ దాదేఅలీ, తొడసం నాగోరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెస్రం హనుమంత రావు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

